రిపోర్టర్లు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే
అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల నుంచి
రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి
మాత్రమే ప్రాధాన్యం

మరిన్ని వివరాలకు
సంప్రదించగలరు
8125972476

క్విక్ టుడే



quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 సంచిక : 131 | మంగళవారం 21 జనవరి 2025 | వెల : 3 రూ/.. | పేజీలు - 8




శబరిమల అయ్యప్పస్వామి
ఆలయం మూసివేత 3



# అమెరికాను మళ్లీ పైకి తెస్తా

## అక్రమవలసదారులను తిప్పిపంపుతా
## మూడో ప్రపంచ యుద్ధం జరగకుండా చూస్తా
## టిక్‌టాక్‌పై నిషేధాన్ని ఆపుతా
## అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, జనవరి 20:** "గత నాలుగేళ్లుగా అమెరికా క్షీణతను చూసింది. ఆ క్షీణ దశకు ఇప్పుడు తెరపడింది. ఇక మేం అమెరికాను మళ్లీ పైకి తెస్తాం. ఎందుకంటే మేం గెలిచాం" అని అమెరికా నూతన అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. దేశంలోని అవినీతిమయ రాజకీయ వ్యవస్థను అంతం చేస్తామన్నారు. "అమెరికా ఎన్నికల ఫలితాలను చూసి అందరూ ట్రంప్ ఎఫెక్ట్ అన్నారు. కానీ ఇది వాస్తవానికి మీ(ప్రజల) ఎఫెక్ట్" అని ఆయన తెలిపారు. "అమెరికాపై విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంచేలా స్కూళ్లను మారుస్తాం" అని చెప్పారు. అమెరికా చరిత్రలోనే తొలిసారిగా, త్వరలోనే భారీగా అక్రమ వలసదారులను స్వదేశాలకు తిప్పి పంపే కార్యక్రమాన్ని మొదలుపెడతామని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికాలో టిక్ టాక్‌ను కాపాడతామని ఆయన వెల్లడించారు. దేశంలో ఉద్యోగాల కోతను ఆపేందుకు టిక్‌టాక్‌ను గట్టెక్కిస్తానని తెలిపారు. అమెరికాలో జరిగే వ్యాపారాన్ని చైనాకు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. అమెరికాలోని టిక్ టాక్ వ్యాపారంలో 50 శాతం వాటాను అమెరికా కంపెనీకి ఇస్తే దాని కార్యకలాపాలకు అనుమతిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు. "నేను టిక్‌టాక్ అమెరికా వ్యాపారాన్ని కాపాడేందుకు ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేస్తాను. ఆ కంపెనీని అమెరికా సంస్థకు విక్రయించేందుకు మరింత గడువు ఇస్తాను" అని ఆయన తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ముందు వాషింగ్టన్ వేదికగా నిర్వహించిన 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' (మాగా) విజయోత్సవ ర్యాలీలో కాబోయే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధాన్ని ఆపుతానని ఆయన ప్రకటించారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను చల్లార్చే బాధ్యతను తీసుకుంటానని తెలిపారు. మూడో ప్రపంచ యుద్ధం జరగకుండా ఆపుతానన్నారు. "మేం ఎన్నికల్లో గెలవడం వల్లే అమెరికాలోకి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. ప్రఖ్యాత సాఫ్ట్ బ్యాంక్ మన దేశంలో 100 బిలియన్ డాలర్ల నుంచి 200 బిలియన్ డాలర్ల దాకా పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమైంది. యాపిల్ కంపెనీ సీఈఓ టిమ్ కుక్ కూడా ఈ దిశగా ప్రకటన చేశారు" అని ట్రంప్ పేర్కొన్నారు. అంతకు ముందు వర్జీనియాలోని అర్లింగ్టన్ జాతీయ శ్మశాన వాటికలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రంప్, కాబోయే దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పాల్గొన్నారు.

అట్టహాసంగా అధ్యక్షుడిగా
# ట్రంప్ ప్రమాణం

ప్రమాణం చేయించిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి
తొలుత ప్రమాణం చేసిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ 2
హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్, ముఖేశ్ అంబానీ



# స్కిల్ డెవలప్‌మెంట్ రంగానికి అత్యంత ప్రాధాన్యం

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
## దావోస్‌లో 'గ్రాండ్ ఇండియన్ పెవీలియన్' ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
## తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ అర్థిక వ్యవస్థగా లక్ష్యం

**హైదరాబాద్, జనవరి20 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణలో స్కిల్ డెవలప్మెంట్ రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో భాగంగా దావోస్‌లో ఏర్పాటు చేసిన 'గ్రాండ్ ఇండియన్ పెవీలియన్'ను కేంద్ర మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. దావోస్‌లో తొలి రోజున జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎంతో పాటు కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వన్, జయంత్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల

మిగతా 2లో..

## దావోస్‌లో ఇద్దరు తెలుగు సీఎంల భేటీ



3



సంజయ్ రాయ్‌కి
# జీవిత ఖైదు

## ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసులో దోషి
## బాధితురాలి కుటుంబానికి 17 లక్షల పరిహారం
## కోల్‌కతాలోని సిల్దా కోర్టు సంచలన తీర్పు

**కోల్‌కతా, జనవరి20:** కోల్‌కతా ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో ట్రెయినీ వైద్యురాలిపై హత్యాచారం కేసుకు సంబంధించి దోషి సంజయ్ రాయ్ కి కోల్‌కతాలోని

మిగతా 2లో..

బీర్ల సరఫరా
# పునరుద్ధరణ

## ప్రకటన విడుదల చేసిన యూబీ సంస్థ




**హైదరాబాద్, జనవరి20 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణలో అతిపెద్ద బీర్ల తయారీ సంస్థ యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీఎల్) సంస్థ బీర్ల సరఫరాను పునరుద్ధరించింది. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ హామీతో బీర్ల సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొంది. ధరల పెంపు, బకాయిలపై ప్రభుత్వమే నిర్ణయం తీసుకుం టుందని తెలిపింది.గత రెండేళ్ల నుంచి రూ.702 కోట్ల బకాయిల్ని కార్పొరేషన్ విడుదల చేయకపోవడం, బీరు మూల ధరను సవరించాలని ఎన్నిసార్లు

మిగతా 2లో..

# జన్మభూమికి పాటుపడండి

## ఐటీ కోసం ఆనాడు పడ్డ కష్టానికి ఫలితం దక్కింది
## సత్య నాదెళ్ల లాంటి వారు మైక్రోసాఫ్ట్ సీఈవో కాగలిగారు
## కన్నవూరు కోసం పాటుపడేలా ముందుకు రండి
## మరో జన్మంటూ ఉంటే తెలుగువాడిగా పుడతా
## జ్యూరిచ్ పారిశ్రామికవేత్తల సదస్సులో చంద్రబాబు



3

# రాహుల్‌గాంధీకి ఊరట

## క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జనవరి20:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను



మిగతా 2లో..

# అమెరికాలో హైదరాబాదీపై కాల్పులు

## చైతన్యపురికి చెందిన యువకుడు మృతి

**హైదరాబాద్, జనవరి20 (క్విక్ టుడే న్యూస్):** అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో చైతన్యపురికి చెందిన రవితేజ మృతి చెందాడు. అతని మరణ వార్త విని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మాస్టర్స్ చదివేందుకు 2022లో రవితేజ అమెరికా వెళ్లినట్లు సమాచారం. దీనిపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.



సఫాయి అన్నకు సలాం కొట్టిన
# ఒకే ఒక్కడు కేసీఆర్

## కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు
## మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్
## అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచాం : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, జనవరి20 (క్విక్ టుడే న్యూస్):** ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్



మిగతా 2లో..

మైనింగ్‌కు వ్యతిరేకంగా
# మైలారంలో పోరుబాట

నాగర్‌కర్నూల్‌లో ఆందోళనకు దిగిన స్థానికులు
ఆందోళనకారుల అరెస్ట్‌తో గ్రామంలో ఉద్రిక్తత

2

ఇందిరమ్మ ఇళ్ల కోసం
# మరో అవకాశం

నేటి నుంచి గ్రామసభల్లో
దరఖాస్తుల స్వీకరణ 3

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
మంగళవారం 21 జనవరి 2025
quicktodaynews.com


మొదటి పేజీ తరువాయి..



# స్కిల్ డెవలప్‌మెంట్ రంగానికి అత్యంత ప్రాధాన్యం

శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కేరళ పరిశ్రమల శాఖ మంత్రి పి. రాజీవ్ ఆయా రాష్ట్రాల ఉన్నతాధికారులతో పాటు అనేక మంది ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి శ్రీ శ్రీధర్ బాబు పారిశ్రామిక వేత్తలకు ఆహ్వానం పలికారు. రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయో టెక్నాలజీ, ఆగ్రో ప్రాసెసింగ్ తో పాటు స్కిల్ డెవలప్మెంట్ రంగానికి కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని గుర్తుచేశారు. 'ఇండియా 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ' లక్ష్య సాధనలో తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ అర్థిక వ్యవస్థగా భాగస్వామ్యం కావాలన్నదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అని స్పష్టం చేశారు.

### బీర్ల సరఫరా
# పునరుద్ధరణ

విన్నవించినా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో బీర్ల సరఫరాను యూబీఎల్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో ఆరు బీర్ల తయారీ సంస్థలున్నా మార్కెట్లోకి వచ్చే వాటిలో 75 శాతం వాటా యూబీఎల్‌దే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ సిఫారసుల మేరకు నిర్ణయం తీసుకుంటామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో యూబీఎల్.. సరఫరాను పునరుద్ధరించింది.

# రాహుల్‌గాంధీకి ఊరట

సుప్రీంకోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు. ఆ ఘటనలో రాహుల్‌పై క్రిమినల్ డిఫమేషన్ కేసు బుక్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా పరువునష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాహుల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్.. జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి జార?ండ్ కోర్టు నిరాకరించింది. దీంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టులో తనపై విచారణను రద్దు చేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం.. ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణపై స్టే విధించింది. ఈ మేరకు జార్ఖండ్ ప్రభుత్వానికి, బీజేపీ నేత నవీన్ ఝూకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

### సఫాయి అన్నకు సలాం కొట్టిన
# ఒకే ఒక్కడు కేసీఆర్



తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం పని చేశారు. కార్మికుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది. అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచారు. మినీ అంగన్‌వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు. మొన్న ఒక హోంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది. పోలీసులతో సమానంగా పే స్కేలు వచ్చేది.. మూడు పూటల అన్నం తింటున్నాం అంటే కేసీఆర్ పుణ్యమే అని ఆ హోంగార్డు చెప్పి బాధపడ్డాడని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచారు. దేశంలో అత్యధిక జీతాలు పొందుతున్న ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులే. ఇది చిన్న విషయం కాదు. కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశాం. అలాగే నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చాం. 26 లక్షల మంది ప్రయివేటు డ్రైవర్లకు 5 లక్షల జీవిత బీమా ఇచ్చారు కేసీఆర్. వైద్య రంగం, మున్సిపల్ రంగంలో జీతాలు పెంచుకుంటూ పోయామని కేటీఆర్ తెలిపారు.

### అట్టహాసంగా అమెరికా అధ్యక్షుడిగా
# డోనాల్డ్ ట్రంప్ ప్రమాణం


### ప్రమాణం చేయించిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి
### తొలుత ప్రమాణం చేసిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్
### హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్, ముఖేశ్ అంబానీ



వాషింగ్టన్, జనవరి20: అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు, అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. 1861లో అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. దేశ, విదేశీ అతిథులతో క్యాపిటల్ హిల్ రోటుండా కిటకిటలాడింది. ప్రమాణస్వీకారోత్సవానికి ముందు జో బైడెన్‌ను కలిసేందుకు ట్రంప్ శ్వేత సౌధానికి వెళ్లగా.. ఆయనకు బైడన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం శ్వేతసౌధం నుంచి వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్‌లో జరిగే ప్రమాణస్వీకారోత్సవానికి జో బైడెన్, ట్రంప్ ఒకే వాహనంలో వెళ్లారు. భారత్ తరఫున ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ తరఫున హాజరైన జైశంకర్.. ట్రంప్‌నకు మోదీ రాసిన లేఖను అందజేసారు. మెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకార వేడుకకు భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించే అరుదైన గౌరవం తనకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు ముకేశ్ అంబానీ దంపతులు సైతం హాజరయ్యారు. పలువురు అమెరికా మాజీ అధ్యక్షులు సతీసమేతంగా ఈ వేడుకకు విచ్చేశారు. బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్, జార్జి డబ్ల్యూ బుష్, లారా బుష్ తదితరులు విచ్చేశారు. బరాక్ ఒబామా హాజరైనప్పటికీ మిచెల్లీ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందే ప్రకటించారు. అమెరికా సుప్రీంకోర్టుకు చెందిన తొమ్మిది మంది జడ్జిలు ఈ వేడుకకు హాజరయ్యారు. ట్రంప్ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న నేతలతో పాటు వివేక్ రామస్వామి, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకర్ బర్గ్, టిమ్ కుక్, సుందర్ పిచాయ్ తదితరులు పాల్గొన్నారు.

### చిన్మయ్ కృష్ణ దాస్‌కు
# మరోసారి నిరాశ

### హైకోర్టులో విచారణకు రాని బెయిల్ పిటిషన్



**ఢాకా, జనవరి20:** బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించారంటూ 'దేశద్రోహం' ఆరోపణల కేసును ఎదుర్కొంటున్న 'బంగ్లాదేశ్ సమ్మిళిత్ సనాతని జాగరణ్ జోతె' ప్రతినిధి చిన్మయ్ కృష్ణ దాస్ కు మరోసారి నిరాశ ఎదురైంది. బెయిలు కోరుతూ ఆయన హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సోమవారం నాడు విచారణకు రాలేదు. వచ్చే వారం విచారణకు వచ్చే అవకాశం ఉందని ఆయన తరపు న్యాయవాది తెలిపారు. చిన్మయ్ బెయిలు పిటిషన్‌ను చిట్టగాండ్‌లోని దిగువ కోర్టు జనవరి 2న తోసిపుచ్చింది. దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కాగా, చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ జనవరి 12న హైకోర్టులో పిటిషన్ వేశామని, 20న విచారణకు రావాల్సి ఉందని ఆయన తరఫు న్యాయవాది చెప్పారు. అయితే, పెండింగ్ కేసులను సీరియల్ ప్రకారం కోర్టు విచారణ జరుపుతుందని, ఆ ప్రకారం వచ్చే వారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి కేసులను ఆది, సోమవారాల్లో మాత్రమే హైకోర్టు విచారణ జరుపుతుందని చెప్పారు. ఇస్కాన్' మాజీ ప్రచారకర్తగా ఉన్న చిన్మయ్ దాస్‌ను గత ఏడాది నవంబర్ 25న ఢాకాలోని హజ్రత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ మరుసటి రోజు కోర్టు ముందు హాజరుపరిచారు. బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారంటూ చిన్మయ్‌పై దోశద్రేహం కేసు నమోదు కావడంతో ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. జైలుకు పంపుతూ ఆదేశాలిచ్చింది. దీంతో కోర్టు వెలువల ఉద్రిత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆయనను విడిచిపెట్టాలంటూ హిందూ అనుకూల వాదులు, ఆయన అనుయాయులు ఆందోళనకు దిగారు. దీంతో వారికి, పోలీసులకు మధ్య ఘర్షణ నెలకొంది. చిన్మయ్ అరెస్టుకు వ్యతిరేకంగా ఢాకా, ఇతర ప్రాంతాల్లో నిరసనలు వెల్లువెత్తాయి.

### జగన్ బెయిల్ రద్దు కేసులో
# కీలక పరిణామం

### ధర్మాసనాన్ని మార్చిన సుప్రీం కోర్టు
### విచారణ 27వ తేదీకి వాయిదా

న్యూఢిల్లీ,జనవరి20(ఆర్ఎన్ఎ): జగన్ బెయిల్ రద్దుకు సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మరోసారి మార్చింది. ప్రస్తుతం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం ఈ కేసులను విచారణ జరుపుతుంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనానికి జగన్ కేసుల ట్రయల్ విచారణను మారింది. 12 ఏళ్లుగా ట్రయల్ అడుగు కూడా ముందుకు కదలలేదని డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు తరఫు న్యాయవాది వాదించారు. అయితే సీబీఐ తరఫు సీనియర్ న్యాయవాది మరో కేసులో వాదనలు వినిపిస్తున్నందున ఈ కేసుకు సంబంధించి వచ్చే వారానికి వాయిదా వేయాలని సీబీఐ తరపు న్యాయవాది కోరడంతో కేసు విచారణను వచ్చే సోమవారం చేపడతామని జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం తేల్చింది. పదేళ్లుగా కేసు విచారణ కొనసాగుతున్నప్పటికి ఒక్క డిశ్చార్జి అప్లికేషన్?కేడా డిస్పోస్? చేయలేదని రఘురామ తరుపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలుపుతూ.. ఈ విషయంలో సీబీఐ, నిందితులు ఇద్దరు కుమ్మక్కయ్యారని అనుమానం వ్యక్తం చేశారు. డిశ్చార్జి పిటిషన్లపై వాదనలు విన్న ఐదుగురు జడ్జిలు ఎలాంటి నిర్ణయం వెల్లడించకుండానే ట్రాన్స్‌ఫర్? అవుతున్నారనని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.



### ఉత్తరాది భక్తుల కోసమే
# నమూనా ఆలయం

### ప్రయాగరాజ్ ఆలయంలో పూజలు చేసిన చైర్మన్

తిరుమల,జనవరి20(ఆర్ఎన్ఎ): ఉత్తరాది భక్తుల కోసం ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభ మేళా సందర్భంగా శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటు చేసినట్లు టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడు తెలియజేశారు. ప్రయాగ్ రాజ్ లోని శ్రీవారి నమూనా ఆలయాన్ని టీటీడీ చైర్మన్ నాయుడు దంపతులు సోమవారం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆయనకు హెచ్ డీపీపీ సెక్రెటరీ శ్రీరామ్ రఘునాథ్, డిప్యూటీ ఈవో గుణ భూషణ్ రెడ్డి, స్వాగతం పలికారు. దర్శనానంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన ఆలయ ప్రాంగణంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చతుర్వేద హవనంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది సంక్రాంతి నుండి శివరాత్రి వరకు 45 రోజుల పాటు జరుగుతున్న ప్రయాగ్ రాజ్ లోని మహా కుంభ మేళాలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. 250 మంది టీటీడీ సిబ్బంది డిప్యూటేషన్ పై శ్రీవారి నమూనా ఆలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తరాదిలో ధర్మ ప్రచారం కోసం చక్కటి ఏర్పాట్లు చేసిన హిందూ ధర్మ ప్రచార పరిషత్ అధికారులకు అభినందనలు తెలిపారు. ఉత్తరాది భక్తులందరూ శ్రీవారిని నమూనా ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయోధ్య శ్రీరాముడికి టీటీడీ తరపున తొలిసారిగా పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని, ఈ సందర్భంగా సరయూ నదీ తీరంలో స్వామివారికి వైభవంగా నిర్వహించిన స్నపన తిరుమంజనం కార్యక్రమానికి విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రభాకర్ రెడ్డి, బొక్కసం ఇన్ ఛార్జ్ గురురాజ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంచు మనోజ్‌కు షాక్

### మోహన్‌బాబు వల్లే బాగుపడ్డామని హాస్టల్ యజమానులు వెల్లడి

హైదరాబాద్, జనవరి20 (క్విక్ టుడే న్యూస్): మంచు మనోజ్‌కు తిరుపతి ఏ రంగంపేట హాస్టల్ యజమానులు షాక్ ఇచ్చారు. తమకు ఎలాంటి సమస్యలు లేవని.. పైగా మోహన్ బాబు విద్యాసంస్థల వల్లే తాము బాగుబడ్డామని తెలిపారు. ఈ మేరకు మంచు మనోజ్‌కు హాస్టల్ యజమానులు లేఖ రాశారు. "మనోజ్ .. మీరు మాకేదో సమస్యలు ఉన్నట్టు అవి మీకు చెప్పినట్లు మీడియాలో మాట్లాడుతున్నారు. హాస్టల్స్ విద్యార్థులకు యాజమాన్యంతో సమస్యలు లేవు.. వర్సిటీల యాజమాన్యంతోనూ విద్యార్థులకు సమస్యలు లేవు. మాకు ఏ సమస్యలు లేవు... ఒకవేళ ఉన్నా వాటిని మోహన్ బాబు, మంచు విష్ణుతో చెప్పుకుంటాం.. వారు మా సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తారు" అని అన్నారు. "మోహన్ బాబు స్థాపించిన విద్యాసంస్థల వల్లే ఈ పాత్రంలో భూముల అభివృద్ధి జరిగింది. పండుగ రోజు మీరు విశ్వవిద్యాలయాల గేటును తన్నటం చూసి ఆశ్చర్యపోయాం.. ఎంతో మందికి ఉద్యోగాలను ఉపాధిని అందించిన విశ్వవిద్యాలయాలవి.. మనోజ్ మీ స్వార్థం కోసం మా బ్రతుకులతో ఆడుకోకండి.. మమల్ని రోడ్డుకి లాగకండి. మీకు, మీ కుటుంబసభ్యులకు సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలి. మా సమస్యలను మీకు చెప్పుకున్నట్లు మీడియాలో ప్రచారం చేయడం సరికాదు. మనోజ్ చెప్పింది పచ్చి అబద్ధం. అత్యంత దారుణం" అంటూ ఏ.రంగంపేట, సాయినాథ్ ప్రైవేట్ హాస్టల్స్ యాజమాన్యం లేఖలో పేర్కొంది. తిరుపతిలోని 39 మంది హాస్టల్స్ ప్రతినిధులు సంతకాలు చేసి లేఖ రాశారు. కాగా.. తిరుపతిలోని మోహన్ బాబు విద్యాసంస్థల్లో విద్యార్థులు సమస్యల్లో ఉన్నారని మంచు మనోజ్ ఎక్కడ మీడియాతో మాట్లాడినా పదేపదే చెబుతున్నారు. తిరుపతి చుట్టుపక్కల ఉన్న హాస్టల్ యజమానులు.. విద్యార్థులను దోచుకుంటున్నారని, పెద్ద మొత్తంలో చార్జీలను వసూలు చేస్తున్నారని, సరైన భోజనం పెట్టడం లేదని మనోజ్ చెప్పుకొచ్చారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా హాస్టల్స్ సిబ్బందితో యాజమాన్యం కుమ్మక్కై.. హాస్టల్స్ దోపిడీని ప్రశ్నించాలని మనోజ్ చెబుతూ వస్తున్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

మంగళవారం 21 జనవరి 2025

quicktodaynews.com



## దావోస్‌లో ఇద్దరు తెలుగు సీఎంల భేటీ



**హైదరాబాద్, జనవరి20 (క్విక్ టుడే న్యూస్):** స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్తుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు సీఎంలు మంత్రులు హాజరయ్యారు. మంత్రులతో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో అరుదైన కలయిక జరిగింది. జ్యూరిచ్ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం.. అదే ఎయిర్ పోర్టులో అప్పటికే అక్కడ ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలుగు రాష్ట్రాల ఇద్దరు సీఎంలు, మంత్రులు ఒకే చోట కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. చిత్రలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, శ్రీధర్ బాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహననాయుడు ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు భుజంపై చేతులేసి.. షేక్ హ్యాండ్ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు. ఉదయం జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో వీళ్ల మీటింగ్ జరిగింది.తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులపై లక్ష్యంగా.. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైంది.

## ఇందిరమ్మ ఇళ్ల కోసం మరో అవకాశం

### నేటి నుంచి గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, జనవరి20 (క్విక్ టుడే న్యూస్):** కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. జనవరి 21 నుంచి జరిగే గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేషన్లు స్వీకరించాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎస్ శాంతి కుమారి. దీనికి సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ పంపించారు. గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరించాలి. ఒకే కుటుంబం నుంచి వేరే పడ్తున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు తీసుకోవాలి. కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్ లో స్పష్టం చేశారు.

### పోతూపోతూ

## బైడెన్ కీలక నిర్ణయం

### ఆంటోనీ ఫౌచి, మార్క్ మిల్లెలకు క్షమాభిక్ష



**వాషింగ్టన్, జనవరి20:** అమెరికా అధ్యక్ష పదవీకాలం మరికొన్ని గంటల్లో ముగియనున్న వేళ జో బైడెన్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో ట్రంప్‌ను విమర్శించిన అమెరికా వైద్య నిపుణుడు డాక్టర్ ఆంటోనీ ఫౌచీ, రిటైర్డ్ జనరల్ మార్క్ మిల్లె తదితరులకు ముందస్తు క్షమాభిక్ష ఆదేశాలు జారీ చేశారు. వీరితోపాటు క్యాపిటల్ హిల్ దాడులపై విచారణ జరిపిన హౌస్ కమిటీ సభ్యులకూ ఉపశమనం కలిగించారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతీకార చర్యలు తీసుకునేందుకు వీలు లేకుండా ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు జో బైడెన్ వెల్లడించారు. అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయనున్న క్రమంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

## గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' ప్రకటన

**హైదరాబాద్, జనవరి20 (క్విక్ టుడే న్యూస్):** 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ఈ అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను వెల్లడించింది. వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ నెల 26న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ ప్రకటన విడుదల చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రంగాలకు చెందిన వారికి ఏటా పురస్కారాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో గత ఐదేళ్లుగా ఉత్తమసేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నారు. సంస్థలు, వ్యక్తులకు వేర్వేరు కేటగిరీల్లో ఈ అవార్డులు ఉంటాయి. అవార్డు కింద రూ.2 లక్షలు, జ్ఞాపిక ఇవ్వనున్నారు. అవార్డుకు ఎంపికైన వారిలో ..దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజి దీప్తి, ప్రొఫెసర్ ఎం.పాండురంగారావు, పి.బి.కృష్ణభారతికి సంయుక్తంగా, ధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్ ఉన్నాయి.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుతపులి కలకలం

### బర్రెపై దాడి.. ఆందోళన ప్రజలు

**రాజన్న సిరిసిల్ల, జనవరి20 (క్విక్ టుడే న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో చిరుత పులి కలకలం సృష్టిస్తోంది. ఓ బర్రెపై చిరుత దాడి చేసి చంపింది. చిరుత సంచారంతో స్థానిక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గంభీరావుపేట మండల పరిధిలోని ముస్తాఫానగర్ గ్రామ శివారులో రాసమల్ల రాజు అనే రైతుకు వ్యవసాయ పొలం ఉంది. అయితే పొలంలోనే పశువుల కోసం ఓ షెడ్‌ను నిర్మించాడు. అందులో బర్రెను కట్టేసి ఆదివారం రాత్రి ఇంటికి వచ్చాడు. ఇక సోమవారం తెల్లవారుజామున పొలం వద్దకు వెళ్లి చూడగా, బర్రె రక్తపు మడుగులో పడి ఉంది. ఆందోళనకు గురైన రాజు.. గ్రామస్తులను అప్రమత్తం చేశాడు. ఇక అతని పొలంలో పులి పాదముద్రలను గుర్తించారు. దీంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. పులి పాదముద్రలను అధికారులు నిర్ధారించారు. అనంతరం రైతులను, స్థానికులను అధికారులు అప్రమత్తం చేశారు. చిరుత కదలికలపై రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

# జన్మభూమికి పాటుపడండి

### ఐటీ కోసం ఆనాడు పడ్డ కష్టానికి ఫలితం దక్కింది

### సత్య నాదెళ్ల లాంటి వారు మైక్రోసాఫ్ట్ సీఈవో కాగలిగారు

### కన్నవూరు కోసం పాటుపడేలా ముందుకు రండి

### మరో జన్మంటూ ఉంటే తెలుగువాడిగా పుడతా

### జ్యూరిచ్ పారిశ్రామికవేత్తల సదస్సులో చంద్రబాబు





**జ్యూరిచ్, జనవరి20:** కర్మభూమిని, జన్మభూమిని మరవ వద్దని ఎపి సిఎం చంద్రబాబు ప్రవాసాంధ్రులను కోరారు. తెలుగుజాతి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఉన్నచోట ఉంటూనే అక్కడి దేశ అభివృద్ధితో పాటు, కన్నభూమి అభివృద్ధికి కూడా తోడ్పడాలని అన్నారు. ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు అన్నారు. అందుకే రాజకీయాల్లోకి వచ్చేలా యువతను ప్రోత్సహించి నట్లు చెప్పారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన ఆయన జ్యూరిచ్‌లో అక్కడి పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. యూరప్‌లోని 12 దేశాల నుంచి వ్యాపారవేత్తలు ఈ సమావేశానికి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తాను బిల్‌గేట్స్‌ను కలవడం ద్వారా హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ వచ్చిందని, సత్యనాదెళ్ల లాంటి వారు ఇప్పుడు సిఇవో అయ్యారని చంద్రబాబు అన్నారు. తాను ఐటి గురించి మాట్లాడితే అంతా ఆశ్చర్యంగా చూశారని, కాని ఇవాళ ప్రపంచవ్యాప్తంగా తెలుగువారు దూసుకు పోతున్నారని అన్నారు. ఎపిలో ఇప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 2004లో అధికారం కొనసాగివుంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు. ఎపిలో గత ఐదేళ్లలో విధ్వంసం సాగిందన్నారు. తాను విజన్ 2047తో ముందుకు వెళుతున్నానని అన్నారు. ప్రధాని మోడీ దేశం కోసం వికసిత్ భారత్‌తో కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ తెలుగువారుంటారని, అవకాశం ఉన్న ప్రతిచోటుకీ మనవాళ్లు వెళ్లిపోతారని చెప్పారు. 'అన్ని దేశాల్లో తెలుగువాళ్ల ఫుట్ ప్రింట్ ఉంటుంది. అదే మన గొప్పతనం. తెలుగువాళ్లు ఎక్కడైనా గొప్పగా పని చేస్తారు. రాణిస్తారు. పట్టుదల ఎక్కువ. నైపుణ్యాలు పెంచుకుంటారు. నేను జైల్లో చేసిన న్యాయ పోరాటానికి మద్దతుగా నిలిచారు. అప్పుడు ఇన్ని దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారా? అని ఆశ్చర్యపోయా. మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టించాలని దేవుడిని కోరుకుంటున్నా. యువతలో సరికొత్త ఆలోచనలు రావాలి. చైతన్యవంతులు కావాలి' 'ఆ రోజుల్లో ఐటీకి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చా. అనేకమంది యువత గ్రామాల నుంచి నగరాలకు వచ్చి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించి, ఐటీ రంగంలోకి వచ్చారు. హైదరాబాద్‌లో భూములు అమ్ముకోవద్దని అనేకమందికి చెప్పా. ఇక్కడి భూములకు మంచి ధర వస్తుందని ఆనాడే చెప్పా. తెలంగాణలో అత్యధిక తలసరి ఆదాయానికి హైదరాబాద్ సంపదే కారణం. చదువులో ఆడపిల్లలపై వివక్ష చూపించొద్దని ఆనాడే చెప్పాను. ఇప్పుడు ఏ ఐటీ కంపెనీకి వెళ్లినా అమ్మాయిలు కనిపిస్తున్నారు. ప్రస్తుతం యువకుల కంటే యువతులకే ఎక్కువ ఆదాయం వస్తోంది. వాస్తవానికి పురుషుల కంటే మహిళలే తెలివైన వాళ్లు. పరిశోధనలు కూడా అదే చెబుతున్నాయి' అని చంద్రబాబు అన్నారు. ఈ క్రమంలో అంతా జన్మభూమి కోసం కష్టపడాలని, అభివృద్ధిలో అలసి పోవద్దని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు బృందం జ్యూరిచ్‌లో అక్కడి తెలుగు పారిశ్రామికవేత్తలతో భేటీ అయింది. సీఎం చంద్రబాబు ఏం చెబుతారోనని వచ్చిన వ్యాపారవేత్తలు, యూరప్ ఎన్నారై తెదేపా సభ్యులకు ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు. పిలవగానే ఇంత మంది వస్తారని తాను ఊహించలేదన్నారు. ఇక్కడి తెలుగు పారిశ్రామికవేత్తలను చూస్తుంటే జ్యూరిచ్‌లో ఉన్నామా.. లేక జువ్వలపాలెంలో ఉన్నామా అర్థం కావడం లేదని హర్షం వ్యక్తం చేశారు. 'తెలుగు జాతి సత్తా ప్రపంచానికి తెలియజేసిన వ్యక్తి చంద్రబాబు. ఆయన.. చేతిలో ఫైళ్లు పట్టుకొని న్యూయార్క్ వీధుల్లో తిరిగారు. ఆనాడు ఆయన విజన్-2020 అంటే ఎంతో మంది ఎగతాళి చేశారు. కానీ, ఇవాళ హైదరాబాద్‌ను చూస్తే.. ఆయన ఆనాడు చెప్పిన ప్రతి మాట నిజమని నమ్మాల్సిందే. ఐటీ అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేశారు. చంద్రబాబు ఒక ఎనర్జీ. ఆయన వద్ద ఎన్నో గొప్ప ఆలోచనలుంటాయి. ఆయన జీవితం చూస్తే.. అనేక ఇబ్బందులు ఎదుర్కొని పైకి ఎదిగిన వ్యక్తిని అన్నారు. 'కేవలం రాజకీయాలే కాదు.. వ్యాపార రంగాల్లోనూ అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన మూడు సంస్థలు పెట్టి విఫలమైనా.. ఏమాత్రం అధైర్యపడకుండా పట్టుదలతో నాలుగో సంస్థ హెరిటేజ్‌ను స్థాపించారు. అనుకున్నది సాధించారు. రాజకీయాల్లో ఎన్నో ఎత్తుపల్లాలుంటాయి. ఆయన్ను అరెస్టు చేసిన సమయం నా జీవితంలో అత్యంత కష్టమైన సమయం. కానీ, ఆయన మాత్రం భయపడలేదు. ఆ సమయంలోనూ ప్రజల గురించే ఆలోచించారు. ప్రపంచం, దేశం మొత్తం ఆయన వైపు చూసే విధంగా చంద్రబాబు ఎదిగారు. పారిశ్రామికవేత్తగా, రాజకీయనేతగా అహర్నిశలూ శ్రమించారని అన్నారు. అందరూ 'ఎన్ఆర్ఐ' అంటారు. కానీ, మీరంతా 'మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్'. 2019-24 వరకూ రాష్ట్రం పరువుపోతోందని అంతా బాధపడ్డారు. కలిసికట్టుగా పోరాడితేనే దుష్టశక్తులను వెళ్లగొట్టొచ్చని సమష్టిగా పనిచేశాం. మానవ వనరుల మంత్రిగా తెలుగువాళ్ల నైపుణ్యం పెంచే ప్రయత్నాలు చేస్తున్నాం. 'ఓమ్ క్యాప్' అనే సంస్థ ద్వారా మిడిల్ ఈస్ట్‌కు వెళ్లే తెలుగువారి అభ్యున్నతికి కృషి చేస్తున్నాం. సీఎం చంద్రబాబుతో కలిసి పని చేయడం మామూలు విషయం కాదు. ఇప్పుడు రాష్ట్రం కష్టాల్లో ఉంది. ఏపీ పునర్నిర్మాణం కోసం అంతా కలిసి పనిచేయాలి. మీ సహకారం, తోడ్పాటు రాష్ట్రానికి అవసరం. రానున్న ఐదేళ్లలో ఏపీ అంటే ఏమిటో ప్రపంచానికి చూపించాలనుకుంటున్నాం' అని మంత్రి లోకేశ్ అన్నారు.

# ప్రియుడిని చంపిన ప్రియురాలికి ఉరిశిక్ష

### తిరువనంతపురం స్థానిక కోర్టు సంచలన తీర్పు

### ఆమె నేరాన్ని తక్కువగా చేయరాదని భావించిన కోర్టు



**తిరువనంతపురం, జనవరి20:** కేరళ రాజధాని తిరువనంతపురం కోర్టు మరో కీలక తీర్పు వెల్లడించింది. ప్రియుడిని చంపిన కేసులో ప్రియురాలికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. 2022లో కేరళలో విషం కలిపిన కూల్‌డ్రింక్ ఇచ్చి ప్రియుడు శరోన్ రాజ్‌ను ప్రియురాలు గ్రీష్మ చంపిన ఘటన సంచలన సృష్టించింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. పూర్తి ఆధారాలు సేకరించి కోర్టుకు సమర్పించారు. ఆధారాలను పరిశీలించిన తిరవనంతపురం కోర్టు.. గ్రీష్మకు ఉరిశిక్ష విధిస్తూ కోర్టు వెలువరించింది. అంతేకాదు.. శరోన్ రాజ్ ను చంపేందుకు గ్రీష్మకు సహకరించిన బంధువుకు మూడేళ్ల జైలు శిక్ష విధించింది. కేరళలో బాయ్‌ఫ్రెండ్‌ను 2022లో చంపిన గ్రీష్మ అనే యువతికి స్థానిక నెయ్యట్టింకర అదనపు జిల్లా సెషన్స్ కోర్టు మరణ శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసులో మూడవ నిందితుడు, ఆమెకు సహకరించిన ఆమె మేనమామ నిర్మలకుమారన్ నాయర్‌కు కోర్టు మూడు సంవత్సరాల కారాగార శిక్ష విధించింది. విద్యాపరమైన తన విజయాలు, గత నేర చరిత్ర లేకపోవడం, తన తల్లిదండ్రులకు ఏకైక కుమార్తెను కావడం వంటి కారణాలను పేర్కొని తనకు శిక్ష విధించడంలో కనికరం చూపాలని 24 ఏళ్ల దోషి కోర్టును అభ్యర్థించింది. అయితే, ఆమె క్రూర నేరానికి పాల్పడి, సాక్షాలను చెరిపివేసి, దర్యాప్తును తప్పుదోవ పట్టించిందని, ఆమె వయస్సును పరిగణనలోకి తీసుకోలేమని కోర్టు తన 586 పేజీల తీర్పులో స్పష్టం చేసినట్లు ప్రాసిక్యూటర్ వెల్లడించారు. తనతో రిలేషన్‌షిప్ ముగించేందుకు శరణ్ రాజ్ (23) ఒప్పుకోలేదని పెస్టిసైడ్ కలిపిన డ్రింక్ తాగించి అతనిని గ్రీష్మ చంపేసింది. ఆ ఘాతుకం జరిగిన సమయానికి ఆమె వయస్సు 22 సంవత్సరాలు. ఇక ప్రాసిక్యూషన్ నేరాన్ని రుజువు చేయడానికి సందర్భోచిత, డిజిటల్, శాస్త్రీయ అంశాలపై ఆధారపడిందని కోర్టు పేర్కొన్నది. దోషి దశలవారీగా ఈ నేరం సాగించడానికి కుట్ర పన్నిందని, ఆమెకు నేర నేపథ్యం ఉందని, గతంలో ఆ యువకుని హత్యకు ప్రయత్నించిన ఆమె దర్యాప్తును తప్పుదోవ పట్టించేందుకు అరెస్టు తరువాత తన ప్రాణం తీసుకునేందుకు ప్రయత్నించిందని కూడా కోర్టు పేర్కొన్నది. కాగా, ఇది అత్యంత అరుదైన కేసు అని, నిందితులకు ఉరిశిక్ష విధించాలని వాదించినట్లు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ విఎస్ వినీత్ కుమార్ మీడియాతో చెప్పారు. ఇది ఆదర్శప్రాయమైన ఒక తీర్పుగా ఆయన పేర్కొన్నారు. 2022లో గ్రీష్మ తన ప్రియుడు శరణ్ రాజ్‌కు పారాక్వాట్ అనే పెస్టిసైడ్ కలిపిన ఆయుర్వేద టానిక్‌తో విషం ఇచ్చింది. దానితో అతని శరీరంలోని పలు అవయవాలు విఫలం కావడంతో 11 రోజుల తరువాత అతను చనిపోయాడు. తమిళనాడుకు చెందిన ఆర్మీలో పని చేసే ఒక వ్యక్తితో తన పెళ్లి ఖాయం కావడంతో రాజ్‌తో తన అనుబంధాన్ని ముగించాలని ఆమె అనుకుంది. కానీ తమ సంబంధం ముగింపునకు అతను నిరాకరించడంతో హత్యకు గ్రీష్మ పథకం వేసింది. హతుడు శరణ్ రాజ్ తిరువనంతపురం జిల్లా పరశ్శల వాసి. హత్యతో సహా భారతీయ న్యాయ సంహితలోని వివిధ సెక్షన్ల కింద గ్రీష్మ దోషిగా తేలింది. ఆమె మేనమామ నిర్మలకుమారన్ నాయర్ సాక్షాలను ధ్వంసం చేసిన కేసులో దోషిగా తేలాడు. అయితే, కస్టడీలోకి తీసుకున్న అతని తల్లి సాక్షాధారాలు లేకపోవడంతో నిర్దోషిగా విడుదల అయింది. కేసు దర్యాప్తును పర్యవేక్షించిన అప్పటి ఎస్‌పి డి శిల్ప కోర్టు తీర్పును స్వాగతిస్తూ, పోలీస్ దర్యాప్తు బృందం సమష్టి కృషికి ఇది విజయం అని అన్నారు.

### శబరిమల అయ్యప్పస్వామి

## ఆలయం మూసివేత

**శబరిమల, జనవరి20:** కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకర విళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు అధికారులు వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రెండు నెలల పాటు జరిగే మండల-మకర విళక్కు వార్షిక పూజల కోసం నవంబర్ 15న అయ్యప్ప ఆలయాన్ని పూజారులు తెరిచారు. మండల పూజ అనంతరం డిసెంబర్ 26న గుడిని మూసివేశారు. 41 రోజులపాటు సాగిన పూజల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజుల విరామం తర్వాత డిసెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు మళ్లీ ఆలయాన్ని తెరిచారు. ఈ సీజన్‌లో అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు టీడీపీ తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని. ఆ తర్వాత మేల్శాంతి అరుణ్ కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని వెల్లడించారు. 'హరివరాసనం' పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశామని చెప్పారు. అనంతరం ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించామని తెలిపారు.

## తిరుమలలో యథావిధిగా దర్శనాలు

### ఉత్తరద్వార దర్శనాలు ముగియడంతో నిత్య కౌంకర్యాలు

**తిరుమల, జనవరి20 (క్విక్ టుడే న్యూస్):** శ్రీవారి ఆలయంలో సోమవారం నుంచి యథావిధిగా కౌంకర్యాలు, భక్తులకు దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి వైకుంఠ ద్వారాలు మూతపడ్డాయి. పదిరోజుల పాటు టీటీడీ అధికారులు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. ఈ పది రోజుల్లో దాదాపు 6 లక్షల 83 వేల 304 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకుని.. ఉత్తరద్వార ప్రవేశం చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈ నెల పదో తేదీన వైకుంఠ ద్వారాలను తెరిచిన విషయం తెలిసిందే. గతేడాది తరహాలోనే పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించారు. చివరిగా ఆదివారం అర్ధరాత్రి ఏకాంతసేవతో వైకుంఠ ద్వారాలను మూసివేశారు. ఇక సోమవారం నుంచి యథావిధిగా శ్రీవారి దర్శనాలు ప్రారంభ మయ్యాయి. తిరిగి ఈ ఏడాది డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి రావడంతో టీటీడీ అధికారులు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నారు. కాగా ఆదివారం చివరి రోజు కావడంతో వైకుంఠ ద్వార దర్శనం చేసుకునేందుకు భక్తులు భారీగా తిరుమలకు తరలి వచ్చారు. కేవలం దర్శనం టికెట్లు, టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పించారు. ఈ మేరకు ముందుగానే భక్తులకు టోకెన్లు, టికెట్లను కూడా టీటీడీ అధికారులు జారీ చేశారు. గత తొమ్మిది రోజులుగా టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం టీటీడీ కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో శని, ఆదివారాలకు సంబంధించి 50వేల టోకెన్లను టీటీడీ ముందస్తుగా జారీ చేసింది.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

CINEMA

QUICK TODAY

quicktodaynews.com

మంగళవారం 21 జనవరి 2025



## ఎమర్జెన్సీని అడ్డుకున్న ఖలిస్తానీ రాడికల్స్ బృందం



కంగనా రనౌత్ నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'ఎమర్జెన్సీ. అనేక వివాదాల అనంతరం ఎట్టకేలకు జనవరి 17న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అయ్యింది. అయితే రిలీజ్ అనంతరం ఈ సినిమా అనేక అవాంతరాలను ఎదురుకుంటుంది. ఇప్పటికే బాంగ్లాదేశ్ లో ఈ సినిమాని బ్యాన్ చేయగా, ఇంగ్లాండ్ రాజధాని లండన్ లో గందరగోళం ఏర్పడింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. మాజీ భారత ప్రధాని ఇందిరా గాంధీ ప్రభుత్వంలో ఏర్పడిన చీకటి రోజులు ఎమర్జెన్సీ కాలాన్ని బేస్డ్ చేసుకొని ఈ సినిమా తెరకెక్కిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా స్పెషల్ ప్రాపగాండాతో తెరకెక్కించారని పలు చోట్ల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సిక్కుల్లో వ్యతిరేఖత ఎక్కువగా ఉంది. ఇదంతా పక్కనా పెడితే.. తాజాగా 'ఎమర్జెన్సీ' సినిమా ప్రదర్శన మధ్య, ఖలిస్తానీ రాడికల్స్ బృందం లండన్‌లోని సినిమా హాల్‌లోకి చొరబడి థియేటర్ లోపల గందరగోళం సృష్టిస్తూ సినిమా ప్రదర్శనను అడ్డుకుంది. నివేదిక ప్రకారం, ముసుగు ధరించిన రాడికల్స్ బృందం థియేటర్‌లో గందరగోళం కలిగించడం ద్వారా స్క్రీనింగ్‌కు అంతరాయం కలిగించింది. ఈ సంఘటనకు సంబంధించిన అనేక వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇందులో ఖలిస్తానీ అనుకూల తీవ్రవాదుల బృందం నినాదాలు చేస్తూ సినిమా ప్రదర్శనకు అంతరాయం కలిగించడం చూడవచ్చు. సాక్షుల వెల్లడించిన వివరాల ప్రకారం.. రాడికల్స్ సున్నితమైన రాజకీయ సంఘటనలను ప్రస్తావించే ఎమర్జెన్సీ చిత్రాన్ని ప్రదర్శించకుండా నిరోధించే ప్రయత్నం చేశారని తెలుస్తోంది. సినిమా స్క్రీనింగ్ సమయంలో రాడికల్స్ సినిమా హాల్‌లోకి ప్రవేశించి, ఒక గందరగోళం సృష్టించి, షోని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఎవరిని అరెస్ట్ చేసినట్లు తెలియలేదు. పోలీసులు విచారం చేపట్టినట్లు తెలిపారు.

## షూటింగ్‌లో ప్రమాదం

### అర్జున్‌కపూర్, రకుల్‌ప్రీతిసింగ్ భర్తకు గాయాలు




బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్‌కి నిర్మాత రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీకి షూటింగ్‌లో ప్రమాదం జరిగింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ ఆలస్యంగా వెల్లడించింది. అర్జున్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మేరే హస్బెండ్‌కి బీవీ'. ఈ సినిమాను రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుపుకుంటుండగా.. షూటింగ్‌లో సెట్ పైకప్పు కూలిపోవడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అర్జున్ కపూర్‌తో పాటు నిర్మాత జాకీ భగ్నానీకి గాయలు అయినట్లు సమాచారం. ఈ ప్రమాదంపై ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్ అధ్యక్షుడు తివారీ స్పందిస్తూ షూటింగ్‌లో సెట్ పైకప్పు కూలిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు వెల్లడించాడు. ఈ ఘటన జరిగి రెండు రోజులు అయ్యిందని.. అదృష్టవశాత్తూ, ఎవరూ తీవ్రంగా గాయపడలేదని తెలిపాడు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకుంటామని భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఆ ప్రదేశంలో షూటింగ్‌ను నిలిపివేసినట్లు తివారీ తెలిపాడు.

## టాలీవుడ్‌లో విషాదం..

### విజయ రంగరాజు మృతి



తెలుగు సినీ పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ నటుడు విజయ రంగరాజు మృతి చెందారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అకస్మాత్తుగా ఆయనకు గుండెపోటు రావడంతో రంగరాజు మరణించినట్లు సమాచారం. ఇక రంగరాజు మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ఆయనకు సంతాపం ప్రకటిస్తున్నారు. విజయ రంగరాజు అసలు పేరు రాజ్ కుమార్. ఆయన చెన్నైలో రంగస్థల కళాకారునిగా అనేక నాటకాలలో నటించారు. ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. బాపు దర్శకత్వంలో వచ్చిన 'సీతా కళ్యాణం' రంగరాజుకు నటుడిగా మొదటి సినిమా. అయితే అతడికి గుర్తింపు లభించింది మాత్రం బాలకృష్ణ హీరోగా వచ్చిన భైరవ ద్వీపం సినిమా ద్వారా. ఈ సినిమాలో అతడి నటనకు మంచి మర్కులు పడడమే కాకుండా సినిమాల్లో ఫుల్ బిజీగా మారిపోయాడు. నటుడిగా, ఫైట్ మాస్టర్‌గా, ఫైటర్‌గా, విలన్‌గా అన్ని భాషల్లో కలుపుకుని దాదాపు ఐదు వేలకు పైగా సినిమాల్లో ఆయన పనిచేశారు. గోపీచంద్ నటించిన 'యజ్ఞం' సినిమాలో ఆయన విలన్‌గా నటించడం అతడి కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ అని పలు ఇంటర్వ్యూలలో ఆయన చెప్పుకోచ్చాడు.



## తండేల్ భారీ అంచనాలు

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య -సాయిపల్లవి కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇప్పటికే లవ్ స్టోరీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ స్టార్ యాక్టర్లు ప్రస్తుతం తండేల్‌లో నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం చందూ మొండేటి డైరెక్షన్‌లో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. అయితే తాజాగా మరో క్రేజీ నిర్ణయాన్ని తీసుకున్నారన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. తండేల్ మలయాళం వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుండగా.. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందట. సాయిపల్లవికి మలయాళంలో సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఒకవేళ ఇదే నిజమైతే తండేల్ సినిమాకు మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్లు పెరుగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. తండేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.



## శివుడి పాత్రలో అక్షయ్‌కుమార్

### ఆకట్టుకుంటున్న కన్నప్ప లుక్

ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్నది చిత్రబృందం తాజాగా ఈ సినిమా నుంచి బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది.

## మంచి బిజినెస్‌మన్ బిగ్‌బీ

### రూ. 31 కోట్లకు కొని రూ. 83 కోట్లకు ఫ్లాట్ అమ్మిన్ అబితాబ్‌బచ్చన్

బాలీవుడ్ స్టార్ యాక్టర్ అమితాబ్ బచ్చన్ ఓ వైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు బిజినెస్‌లో కూడా తనదైన స్ట్రాటజీతో ముందుకెళ్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంటారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా తన అపార్ట్‌మెంట్‌ను భారీ మొత్తానికి అమ్మి మంచి లాభాలు గడించి వార్తల్లో నిలిచాడు బిగ్ బీ. బిగ్ బీ గత జనవరిలో ముంబైలోని ఓషివారా ప్రాంతంలోని తన అపార్ట్‌మెంట్‌ను విక్రయించగా.. తన పెట్టుబడిలో భారీగా అప్రిషియేషన్ పొందారు. అమితాబ్ బచ్చన్ 2021లో ఈ డూప్లెక్స్ అపార్ట్‌మెంట్‌ను రూ.31 కోట్లకు కొనుగోలు చేసి.. ఇప్పుడు దాన్ని రూ.83 కోట్లకు విక్రయించాడు. ముంబైలోని రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ స్క్వేర్ యార్డ్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ పత్రాలతో సహా ఈ వివరాలను పొందుపరిచింది. ఒషివారా పశ్చిమ ముంబై సమీపంలోని లోఖండ్‌వాలా కాంప్లెక్స్ లొకేషన్‌లో ఈ అపార్ట్‌మెంట్ ఉంది. ది అట్లాంటిస్ ఏరియాలో క్రిస్టల్ గ్రూప్ అభివృద్ధి చేసిన ఈ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌లో 4,5,6 బీహెచ్‌కే అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. ప్రకారం బిగ్ బీ ఈ అపార్ట్‌మెంట్‌ను 2021 ఏప్రిల్‌లో రూ.31 కోట్లకు కొనుగోలు చేయగా.. ప్రస్తుతం రూ.83 కోట్లకు అమ్మారు. అంటే రూ.52 కోట్లు లాభం అన్నమాట. ఇది విలువపరంగా 168 శాతం గణనీయంగా పెరిగింది.



**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com